ఉచిత విద్య, వైద్యమే లక్ష్యం

నర్రా సుఖేందర్‌రెడ్డి



హెచ్‌బీకాలనీలో ప్రచారం చేస్తున్న విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి నర్రా సుఖేందర్‌రెడ్డి

కుషాయిగూడ: ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య, వైద్యం అందించడమే తమ ఆశయమని విద్యార్థుల రాజకీయ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి నర్రా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికార దాహంతో దేశంలోని పాలక పార్టీలు ప్రజలకు ఉచితాలను అలవాటు చేస్తూ సోమరిపోతులుగా మారుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల రాజకీయ పార్టీ నేతలు మల్లారెడ్డి, బాలయ్య, కిష్టారెడ్డి, ప్రదీప్, నరేందర్‌రెడ్డి, షేక్ హసీస్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో మాజీ వార్డు సభ్యుడి చేరిక



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బొమ్మక్ బాలయ్య

బోడుప్పల్: బోడుప్పల్ మాజీ వార్డు సభ్యుడు బొమ్మక్ బాలయ్య సోమవారం తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తొలుత ఆయన బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తోటకూర అజయ్‌యాదవ్, భూక్యా సుమన్ నాయక్‌తో కలిసి వెళ్లి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బొమ్మక్ బాలయ్య మాట్లాడుతూ డివిజన్ ప్రజల అభీష్టం మేరకు, అభివృద్ధి కోసం పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఆయనతోపాటు శ్రీనివాస్, మల్లేష్, లక్ష్మారెడ్డి, చక్రవర్తి, యాదిరెడ్డి తదితరులున్నారు.

సునీతారెడ్డి గెలుపు కోసం కృషి చేద్దాం



ఇంటింటి ప్రచారంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేద్దామని ఆ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ 17వ డివిజన్‌లో పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సునీతారెడ్డికి మద్దతుగా ప్రచారం



సునీతారెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కస్తూరిబానగర్, జవహర్ నగర్ ప్రాంతాల్లో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్నం సునీతారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రచారంలో ఉమేష్‌సింగ్, సత్యనారాయణ, సత్యమూర్తి, జలంధర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో కాంగ్రెస్ నేతల ప్రచారం



అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ కాంగ్రెస్ నాయకులు నేరేడ్‌మెట్ డిఫెన్స్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. నాయకులు చెన్నారెడ్డి, మురళీబాబు, రాజేష్, చంద్రమౌళి, బబ్లూ పాల్గొన్నారు.

కాంగ్రెస్, టీజేఎస్ నేతల ప్రచారం



గౌతంనగర్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నేత మోహనరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్, టీజేఎస్ నాయకులు సోమవారం గౌతంనగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మారం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస్, కార్యదర్శి ఏర్పుల దయాకర్, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు బోనగిరి పాండు, ప్రవీణ్, పోచయ్య, అశోక్, ముత్యాలు, దాస్, మణి, సచిత్ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

అల్వాల్: అల్వాల్, మచ్చబొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ కార్యకర్తలతో సోమవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పాత ఇంట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏ–బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, యాదగిరి, అఫ్సస్, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శ్రీశైలంయాదవ్, చంద్రశేఖర్, షేక్ గౌస్, ఉదయ్, సూర్యకిరణ్, శకుంతల, కవిత పాల్గొన్నారు.

పట్నంకు మద్దతుగా..





ఉప్పల్ వీటీ కమాన్ వద్ద మల్కాజిగిరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా సోమవారం జరిగిన కార్నర్ మీటింగ్‌కు తరలివచ్చిన ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు. ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో సునీత తదితరులు

సత్తా చాటిన 'జాన్సన్ గ్రామర్' విద్యార్థులు



సైన్స్ స్ట్రీమ్‌లో లక్కడి హృదయ



ఐసీఎస్‌ఈ టాపర్ కళ్యాణ్ నాగార్జున



ఐఎస్‌సీ కామర్స్ టాపర్ సంజీవని

మల్లాపూర్: ఐసీఎస్‌సీ, ఐఎస్‌ఈ 2024 పరీక్ష ఫలితాల్లో మల్లాపూర్ జాన్సన్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రబంతి బసు తెలిపారు. కల్యాణ్ నాగార్జున ఆచార్య 99 శాతం సాధించి ఐసీఎస్‌ఈలో టాపర్‌గా నిలిచారు. సైన్స్ స్ట్రీమ్‌లో ఐఎస్‌సీ టాపర్‌గా లక్కడి హృదయ 95.5 శాతం ఐఎస్‌సీ కామర్స్ టాపర్ సంజీవని చందనా బసు 91.3 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రబంతి బసు మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి అంకితభావం, పట్టుదలను అకాడమిక్ అచీవ్‌మెంట్ ప్రతిబింబిస్తోందన్నారు. విద్యారులు లక్ష్యం సాధించే వరకు ఇష్టపడి చదవాలని సూచించారు.

ముదిరాజ్‌లను బీసీ 'ఏ' లోకి మార్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

అల్వాల్: బీసీ డి గ్రూపులో ఉన్న ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లోకి మార్చాలని పలువురు నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మల్కాజిగిరి మండల ముదిరాజ్ మహాసభ సమావేశం సోమవారం చెరుకు సాంబరాజు అధ్యక్షతన ఓల్డ్ సఫిల్‌గూడలోని బీసీ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కులా ఐక్య వేదిక అధ్యక్షులు కామల్ల ఐలన్న, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రచార కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి ముదిరాజ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సంపత్, కోశాధికారి దండు ప్రసాద్, ఆంజనేయులు, బిక్షపతి, దేవరాజ్, జనార్ధన్, మల్లయ్య, భూమయ్య, రాజు, శ్రీనివాస్, మైసయ్య, కనకయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న సీఐ శివశంకర్

మల్కాజిగిరి: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలలని మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ అన్నారు. చాణుక్యపురి కమ్యూనిటీ హాల్‌లో వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాల్సి వుంటుందని, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులైతే వారి భవిష్యత్తు మీద ప్రభావితం చూపిస్తుందన్నారు.

పట్నం సునీతకు మాల సంఘాల మద్దతు



సమావేశంలో పట్నం సునీతారెడ్డికి మద్దతు ప్రకటిస్తున్న మాల సంఘాల జేఏసీ ప్రతినిధులు

మల్లాపూర్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డికి మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను దృష్టిలో ఉంచుకొని ఆరు గ్యారంటీలను సమర్థవంతగా అమలు చేస్తోందన్నారు. సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో మాల మహానాడు నేతలు తాళ్లపల్లి రవి, వైస్ చైర్మన్ నాను, అనిల్, ఎడ్ల వెంకటేశ్వర్లు, బిక్షపతి, నరసింహా, భాస్కర్, నగష్, బాల స్వామి తదితరులు ఉన్నారు.

ఈటల గెలుపు ఖాయం: శిల్పారెడ్డి



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న శిల్పారెడ్డి

మల్లాపూర్: మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర మహిళామోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి ఓటర్లకు బొట్టు పెట్టి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళామోర్చా అధ్యక్షురాలు సబితా, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బోదాసు మాధవి, సోషల్ మీడియా కన్వీనర్ సుజాత, నిర్మల, ముత్యంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈటలకు మద్దతుగా కోడలు ప్రచారం

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన కోడలు ప్రచారం నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి సునీల్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో రాజేందర్ కోడలు క్షమిత ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఈటలను ప్రజలు గెలిపించాలని కోరారు. ప్రచారంలో కార్పొరేటర్ శ్రవణ్, సీనియర్ నాయకులు బాలలింగం, రాంబాబు, వి.కె.మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో ఈటల కోడలు క్షమిత

కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం



నాచారంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న సాయిజెన్ శేఖర్

మల్లాపూర్: బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా సోమవారం నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రేటర్ బీఆర్‌ఎస్ నేత సాయిజెన్‌శేఖర్ అభ్యర్థించారు. అనంతరం సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ నాచారం డివిజన్ పరిధిలోని 45 బూత్‌లలో దాదాపు 300 మంది ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్‌తోనే మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభివృది చెందు తుంద న్నారు.

ప్రతిభ చాటిన జేజీఆర్ విద్యార్థులు



విక్టరీ చూపుతున్న విద్యార్థులు

బోడుప్పల్: బృందావన్ కాలనీలోని జేజీఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు వెల్లడించారు. బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్రవంతి, హవెల్లా 10/9.7 జీపీఏ సాధించినట్లు వెల్లడించారు. హర్షిత, మెదిహిత్ సరీన్ 10/9.5 జీపీఏ సాధించినట్లు తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, వారు ఉన్నత స్థితిలో ఉండే విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



అల్వాల్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి

అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ అల్వాల్‌లో కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్‌గౌడ్, హనుమంతు, యాదగిరిగౌడ్, మహేష్, మధు, గిరి, రాజేందర్, లింగారెడ్డి, వీణ, సింధు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి అదృశ్యం



భద్రయ్య (ఫైల్)



నాగభూషణం (ఫైల్)

మల్కాజిగిరి/ అల్వాల్: మల్కాజిగిరి, అల్వాల్ పోలీసుస్టేషన్ల పరిధిలో ఇద్దరు వ్యక్తులు అదృశ్యమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు... ఇందిరా నెహ్రూనగర్‌కు చెందిన రాజశేఖర్ లాబ్ టెక్నీషియన్. అతని తండ్రి నాగభూషణం(54) కొంత కాలంగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. కల్లుతాగే అలవాటు ఉన్న నాగభూషణం బయటికి వెళ్లి ఒక్కొక్కసారి రెండు రోజుల తర్వాత ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో ఈ నెల 1వ తేదీన బయటకు వెళ్లిన నాగభూషణం తిరిగి రాలేదు. ఆచూకీ కోసం కుటుంబసభ్యులు ఎక్కడ వెతికినా ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, ఓల్డ్ అల్వాల్ ప్రశాంత్‌నగర్‌కు చెందిన మైలవరపు భద్రయ్య(55) జీహెచ్‌ఎంసీ అల్వాల్‌లో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 1వ తేదీన భద్రయ్య ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎంపీగా గెలిపించండి.. మీలో ఒక్కడిగా ఉంటా

మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్



కొత్తపేట మోహన్‌నగర్‌లో స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్‌కు మద్దతు తెలియజేస్తున్న శ్రీబాలాజీనగర్ కాలనీ వాసులు

నాగోలు: తనకు ఎలాంటి హై కమాండ్ నాయకులు లేరని ప్రజలే తనకు హైకమాండ్ అని, తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే మీలో ఒక్కడిగా ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. సోమవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లోని శ్రీబాలాజీ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైష్ణవీ ప్రసాద్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానిక కాలనీ వాసుల సహకారంతో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే స్థాయికి ఎదిగానని తెలిపారు. మన పరిధిలో ప్రజా ప్రతినిధులు గెలిచిన నాయకుల వద్దకు వెళితే సమస్యలు చెప్పుకునే సమయం కూడా ఇవ్వడం లేదని అన్నారు. మీకు నిత్యం అందుబాటులో ఉండే.. మీదగ్గర ఉండే తనను ఎంపీ గెలిపిస్తే నిరంతరం మీలో ఒక్కడిగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సంకల్పంతో మాల్కాజిగిరిని అభివృద్ధి పథంలో ముందు ఉంచే అందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపరచిన తన ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీ వాసులు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ బాలాజీ కాలనీ వాసులు గోపాల కిషన్‌రావు, కుమార స్వామి, అరవింద్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, లక్ష్మణ్‌రావు వివిధ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మురుగునీరు.. నిత్యం పారు!



ఉప్పల్ ఆదర్శ్‌నగర్ అపురూప జగపతి హైట్స్ ఎదుట రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

- ఆదర్శ్‌నగర్‌లో స్థానికుల అవస్థలు
- ఫిర్యాదులు చేసినా పట్టని జలమండలి

ఉప్పల్: ఉప్పల్ సర్కిల్ జలమండలి అధికారులు మురుగు నీటి వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసి చేతులు దులుపుకుంటున్నారు. స్థానికులు ఫిర్యాదులు చేసినా, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ట్విట్టర్‌లో గోడు వినిపించుకున్నా పట్టించుకోకపోవడం ఉప్పల్ స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ అపూరూప జగపతి హైట్స్ దాని పక్కనే మరో రెండు అపార్టుమెంట్లు ఉన్నాయి. ఆ ప్రాంతంలో దాదాపుగా నాలుగు వందలకుపైగా కుటుంబాలు, రెండువేలకుపైగా జనాభా ఉన్నాయి. నెలల తరబడి నిత్యం మురుగు నీరు ఈ అపార్టుమెంట్‌ల ఎదుట ప్రవహిస్తోంది. ఈ సమస్యపై ఫిర్యాదు చేసినప్పుడు సిబ్బంది మొక్కుబడి మరమ్మతు చేస్తున్నారు. ఆ తర్వాత షరామామూలే. ఈ సమస్య రోజు రోజుకూ తీవ్రతరం అవ్వడంతో అధికారులు చేతులెత్తేశారు. 20 రోజులుగా నిత్యం మురుగునీరు అపార్టుమెంట్‌ల ఎదుట, రహదారిపై ఏరులై పారుతోంది. జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు రోడ్డును తవ్వి కట్టగా వేయడంతో మురుగునీరు నిల్వ ఉండి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని పక్షంలో జలమండలి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని కాలని అసోసియేషన్ల ప్రతినిధులు హెచ్చరించారు.